
# ఆన్‌లైన్‌లో ఇవి మీరు తెలుసుకోవాలి

amazon future engineer



ఆదిల్ తన కొత్త ఫోన్‌తో సౌకర్యంగా ఉన్నప్పుడు, ఇంటర్నెట్ ఎల్లప్పుడూ సాఫీగా సాగే ప్రయాణం కాదని అతను తెలుసుకున్నాడు; ఈ మార్గం వెంట అవరోధాలు మరియు అడ్డంకులు ఉన్నాయని తెలుసుకున్నాడు! తనను తాను ఎలా రక్షించుకోవాలో తెలుసుకోవడానికి మీరు అతనికి సహాయం చేయగలరా?

ఆదిల్ తన ఫోన్‌లో, వివిధ యాప్‌లలో అనేక సందేశాలను, పోస్ట్‌లను మరియు నోటిఫికేషన్‌లను అందుకుంటాడు! నిన్నటి నోటిఫికేషన్‌లను చూడండి మరియు కుడి వైపున ఉన్న ప్రశ్నల గురించి ఆలోచించండి:

9:00 PM ఆదిల్

- మీ ఫోన్ ఫోటోగ్రఫీని మెరుగుపరచడం కోసం వచ్చే సూచనలు.
- ఈ వారాంతంలో మీరు ఎక్కువగా చూడవలసిన విలువైన ప్రదర్శనలు!
- మీకు కన్నీరు తెప్పించే బాలీవుడ్ తారల హృదయ విదారక కథలు.
- అంతరించిపోతున్న జాతులను రక్షించడంలో సహాయపడుతున్న కొత్త శాస్త్రీయ పరిశోధన.
- ఒక అమ్మాయి గుర్తు తెలియని డైరీని కనుగొంటుంది-తరువాత ఏమి జరుగుతుందో అది చెబితే మీరు నమ్మరు!

ఈ ముఖ్యాంశాల మధ్య పోలికలు మరియు తేడాలు ఏమిటి?

ప్రతి సందేశంలో ఉపయోగించే మాటతీరు ఏమిటి (ఉదా., ఉత్సాహంగా, కోపంగా)?

ఓపెన్ చేసి చదవటానికిచాలా ఆకర్షణీయంగా ఏ సందేశాలు కనిపిస్తున్నాయి? అలా ఎందుకు?


# క్లిక్ బైట్

amazon future engineer

**ఇది మీకు తెలుసా?**

క్లిక్ బైట్ అనేది ఆన్‌లైన్ కంటెంట్(ఉదా., ముఖ్యాంశం, పోస్ట్ లేదా సందేశం) రకం, ఇది పాఠకులు క్లిక్ చేసేలా రూపొందించబడింది. చేపలు పట్టేటప్పుడు, చేపలను ట్రాప్ చేయడానికి ఎర జోడించబడినట్లే, ఆన్‌లైన్ క్లిక్‌బైట్ మన క్లిక్‌ల కోసం మనల్ని మోసగించడానికి ప్రయత్నిస్తుంది! ఇది తరచుగా ఆసక్తి కలిగించేలా లేదా నాటకీయంగా వ్రాయబడుతుంది, ఇది ఉత్తేజకరమైన లేదా అసాధారణమైన సమాచారాన్ని వాగ్దానం చేస్తుంది మరియు ఇది లింక్‌పై క్లిక్ చేయమని పాఠకులను ఆకర్షించడానికి సమాచారాన్ని రహస్యంగా ఉంచుతుంది. ఆన్‌లైన్‌లో పాఠకుడు నిమగ్నమైన ఉన్న శోధన ఫలితాలు లేదా ఇతర పోస్ట్‌లు, రీల్స్‌పై ఈ సందేశాలు ఆధారపడి ఉండవచ్చు. నకిలీ వార్తలు, మోసాలు లేదా అనుమానాస్పదమైన/హానికరమైన సైట్‌లకు కూడా ఈ క్లిక్ బైట్ దారితీయవచ్చు!

క్రింద ఇవ్వబడిన లక్షణాలు సాధారణంగా క్లిక్‌బైట్‌లో ఉపయోగించబడతాయి. వీటిలో ఏది మీరు ఇంతకు ముందు చూసారు?




మీరు ఏ ఇతర లక్షణాల గురించి ఆలోచించగలరు? ఆన్‌లైన్‌లో సందేశాలు, ముఖ్యాంశాలు మరియుపోస్ట్‌లపై మీరు స్పందించి చేసినప్రతిచర్యల గురించి తెలుసుకోవడం వలన, మీరు క్లిక్‌బైట్‌ను గుర్తించడంలో మరియు హాని లేదా మోసాల నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడంలో సహాయపడుతుంది. ఇది గుర్తుంచుకోండి, మీరు క్లిక్ చేసే ముందు ఎల్లప్పుడూ ఆలోచించండి!


1.Digital Media Literacy: What is Clickbait? (n.d.). GCFGlobal.

# ఆన్‌లైన్ ముప్పులు

ఆన్‌లైన్ మోసంతో అతని పొరుగువారు పడ్డ కష్టాలను ఆదిల్‌కు వివరించడం ద్వారా ఆదిల్‌ను ప్రభావితం చేసే ముప్పుల రకాలను అర్థం చేసుకోవడంలో అతనికి సహాయపడండి. అదృష్టవశాత్తూ, మీ వద్ద థ్రెట్ బస్టర్ 2.0 అనే ప్రత్యేక పరికరం ఉంది, అది కొన్ని ఆన్‌లైన్ ప్రమాదాలను గుర్తించింది! అయినప్పటికీ, మీరు మానసికంగా సరైన ఆన్‌లైన్ ముప్పుతో అనుభవాన్ని సరిపోల్చి ఆదిల్‌కు సమాచారం అందించడంలో సహాయపడండి!



## ఈ ఆన్‌లైన్ అనుభవాలను పరిశీలించండి!




[ ] ______ ·కొత్తరకమైన కోడ్‌లను ఉపయోగించి, వారి సమాచారాన్ని దొంగిలించడానికి లేదా వారికి హాని కలిగించడానికి, వారి అనుమతి లేకుండా మరొక వ్యక్తి పరికరం/ఖాతాలోకి ఎవరైనా ప్రవేశించడాన్ని హ్యాకింగ్ అంటారు.

[ ] ______ ·గుర్తింపు ఆధారం దొంగతనం అనేది ఇతరులది ఎవరిదయినా వ్యక్తిగత సమాచారాన్ని వారి అనుమతి లేకుండా ఉపయోగించడం (ఉదా., నకిలీ గుర్తింపును సృష్టించడం లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు ఉపయోగించడం).

[ ] ______ ·తమ స్వంత వ్యక్తిగత సమాచారాన్ని పంచుకునేలా ప్రజలను మోసగించడానికి, మోసగాళ్లు నిజమైనదిగా కనిపించే నకిలీ సందేశాలను పంపటాన్ని ఫిషింగ్ అంటారు.

[ ] ______ ·డేటా దొంగతనం అనేది ఇతరుల వ్యక్తిగతమైన, రహస్యమైన లేదా ఆర్థిక సమాచారాన్ని చట్టవిరుద్ధంగా తీసుకోవడం మరియు పంపిణీ చేయడం.

[ ] ______ ·మాల్వేర్ అనేది కంప్యూటర్ లేదా కంప్యూటర్ నెట్‌వర్క్‌కు రహస్యంగా ముప్పు కలిగించే వైరస్ వంటి కంప్యూటర్ సాఫ్ట్‌వేర్.

2. Cyber Security - Awareness for Citizens. (2020, January 10). Cyber Crime Portal. .

# డబ్బు రూపంలో మోసం చేయడం

amazon future engineer

ఇది మీకు తెలుసా?

ఈ రోజుల్లో, ఆన్‌లైన్లో అనేక మంది మోసగాళ్లు ప్రజల నుండి పెద్ద మొత్తంలో డబ్బును దొంగిలించడానికి ఫోన్ కాల్‌లు, ఇ-మెయిల్‌లు మరియు సందేశాల ద్వారా ఫిషింగ్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఎవరైనా ఆ ఉచ్చులో పడవచ్చు! తరచుగా, ఆ మోసగాళ్లకుసహకరించేలా ప్రజలను భయపెట్టడానికి లేదా ఉత్తేజపరిచేందుకుప్రయత్నిస్తున్నారు. ఆదిల్ కుటుంబంలో అతను మాత్రమే ఇంటర్నెట్‌ను చురుకుగా ఉపయోగిస్తున్నాడు కాబట్టి, ఈ మోసాల నుండి తప్పించుకోవడానికి అతని కుటుంబానికి సహాయం చేయడం అనేది అతనిపై ఆధారపడి ఉంది. మీరు అతనికి సహాయం చేయగలరా?

## ఆదిల్ తండ్రికి ఫోన్ కాల్ వచ్చింది!





హలో, మీరు ఎవరు? అని ఆదిల్ తండ్రి అడిగారు



నేను తిలక్‌ని, బీహార్‌లోని బహదూర్‌పూర్ పోలీస్ స్టేషన్ నుండి కాల్ చేస్తున్నాను. మేము ఇప్పుడే ఒక వ్యక్తిని అరెస్టు చేసాము; నువ్వు అతని కజిన్ బ్రదర్ అని అతను చెప్పాడు. మీ ఫోన్ నంబర్ మరియు బ్యాంక్ వివరాలను చట్టవిరుద్ధ కార్యకలాపాలకు ఉపయోగించినట్లు మేము కనుగొన్నాము అని అవతలి వ్యక్తి అన్నాడు.



ఏమిటి?! కానీ నేను నిన్న నా కజిన్‌ని కలిశాను! అతను ఇప్పుడు బీహార్‌లో ఎలా ఉన్నాడు? అని అదిల్ తండ్రి అన్నాడు



మీరు దీనికి సంబంధించి ఇబ్బందుల్లో పడవచ్చు, కానీ చింతించకండి; నువ్వు నిర్దోషివని నాకు తెలుసు. క్షేమంగా ఉండటానికి నా సూచనలను అనుసరించండి. మేము మిమ్మల్ని ఈ విషయం నుండి బయటపడేయ్యడానికిపత్రాలను సిద్ధం చేస్తున్నప్పుడు మీ డబ్బును సురక్షితంగా ఉంచడానికి రూ.50,000ను వేరొక ఖాతాకు బదిలీ చేయండి. మీ బ్యాంక్ సమాచారంతో 15 నిమిషాలలో నాకు తిరిగి కాల్ చేయండి; లేకుంటే, మేము మీకు మరియు మీ కజిన్‌కు ఛార్జ్ విధించవలసి ఉంటుంది అని అవతలి వ్యక్తి అన్నాడు.

**ఆదిల్ తన తండ్రికి ఏ సలహా ఇవ్వగలడు? సరైన ఎంపికలన్నింటిని ఎంచుకోండి.**

ఎ. ఇది చావుబతుకులవంటి పరిస్థితి - అధికారికి వివరాలు ఇవ్వండి!

బి. పోలీసు అధికారిని అతని గుర్తింపు నంబర్ కోసం అడగండి మరియు అది నిజమైనదో కాదో తెలుసుకోవడానికి బహదూర్‌పూర్ పోలీస్ స్టేషన్ యొక్క అధికారిక ఫోన్‌కు కాల్ చేయండి.

సి. కజిన్ బ్రదర్ అరెస్టు అయ్యాడో లేదో తెలుసుకోవడానికి అతనికి కాల్ చేయండి.

డి. ఫిర్యాదు చేయడానికి సైబర్ క్రైమ్ సెల్‌ను సంప్రదించండి.


ఈ. ఆపదలో ఉన్నపుడు సహాయం కోసం స్నేహితులు మరియు కుటుంబ సభ్యులను సంప్రదించండి!

3. Don't fall prey to these scams! 10 common ways in which scamsters can fraud you. (2024, October 14). Times of India.

# డబ్బు రూపంలో మోసం చేయడం

## ఆదిల్ తల్లికి ఫోనులో సందేశం వచ్చింది!





డబ్బు సంపాదించాలనుకుంటున్నారా, కానీ పూర్తి సమయం పని చేయలేకపోతున్నారా? మీరు సోషల్ మీడియా పోస్ట్‌లను షేర్ చేయడం ద్వారా నెలకు రూ.8000ల వరకు వెర్క్ వుస్తో సంపాదించుకోవచ్చు! ప్రారంభించడానికి ఇక్కడ సైన్ అప్ చేయండి: www.W3kwithUS.co/account login/index_4321xQz






వాహ్, ఈ రోజుల్లో మీరు ఆన్‌లైన్‌లో ఏద్దైనా చేయవచ్చు! బహుశా నేను సైన్ అప్ చేయాలి...

### ఆదిల్ తన తల్లికి ఏ సలహా ఇవ్వగలడు?

ఎ. ఆ అవకాశం మంచిదో కాదో తెలుసుకోవడానికి ఇంటర్నెట్లో శోధన చేయండి.
బి. కంపెనీ పేరుతో యూఆర్ఎల్ సరిపోలుతుందో లేదో తనిఖీ చేయండి; ఇది అనుమానాస్పదంగా కాని కనిపిస్తుందా?
సి. ఇది ఒక గొప్ప అవకాశం; దానిని తీసుకో!
డి. సైబర్ క్రైమ్ సెల్ లేదా పోలీసులను సంప్రదించి వారిని అప్రమత్తం చేయండి.
ఈ. ఆ నంబర్‌ను బ్లాక్ చేసి రిపోర్ట్ చేయండి.

## ఆదిల్ అంకుల్‌కి కాల్ వచ్చింది!




హలో?

హాయ్ సార్, నేను నేహా, గ్జాటర్ బ్యాంక్ నుండి కాల్ చేస్తున్నాను. మీరు సురక్షితంగా ఉండాలంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం మీ కేవైసిమరియు ఖాతా వివరాలను అప్‌డేట్ చేయాలి. లేకపోతే, మేము మీ ఖాతాను తాత్కాలికంగా నిలిపివేయవలసి ఉంటుంది. నేను మీకు లింక్‌ను పంపుతున్నాను, దయచేసి దీన్ని కాల్‌లో ఉన్నప్పుడే చేయండి.





సరే. మీ లింక్‌ని ఓపెన్ చేస్తున్నాను.




### ఆదిల్ తన అంకుల్‌కి ఏ సలహా ఇవ్వగలడు?

ఎ. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫారమ్‌ను పూర్తి చేయండి.
బి. అతని ఖాతా వివరాలను అతని స్వంత బ్యాంకు ఎందుకు అడుగుతుంది? అది నిజమో కాదో తెలుసుకోవడానికి అతని బ్యాంక్ రిలేషన్షిప్ మేనేజర్‌కి కాల్ చేయమనండి.
సి. వెబ్‌సైట్ విశ్వసనీయంగా ఉందో లేదో తనిఖీ చేయండి: యూఆర్ఎల్, ఇ-మెయిల్ మరియు లేఅవుట్, డిజైన్‌లో లోపాలు కాని ఉన్నాయా?
డి. సైబర్ క్రైమ్ సెల్‌ను సంప్రదించండి!

# సరైన జవాబుల జాబితా

amazon future engineer

## ఆన్‌లైన్‌లో ఇవి మీరు తెలుసుకోవాలి

ఈ క్రింది కథనాలపై క్లిక్ చేయడానికి ఆదిల్ బహుశా ఆకర్షించబడవచ్చు:

ఈ వారాంతంలో మీరు ఎక్కువగా చూడవలసిన విలువైన ప్రదర్శనలు!

మీకు కన్నీరు తెప్పించే బాలీవుడ్ తారల హృదయ విదారక కథలు.

ఒక అమ్మాయి గుర్తు తెలియని డైరీని కనుగొంటుంది-తరువాత ఏమి జరుగుతుందో అది చెబితే మీరు నమ్మరు!

ఇతర కథలు సాధారణ మాటతీరును ఉపయోగిస్తుండగా, ఇవి మాత్రం అతన్ని ఉత్తేజపరిచేందుకు, అతనికి చాలా ఆసక్తిని కలిగించడానికి ప్రయత్నిస్తున్నాయి మరియు అతను క్లిక్ చేయకపోతే ముఖ్యమైన సమాచారాన్ని కోల్పోతానని భావించేటటువంటి మాటతీరును ఉపయోగించేందుకు ఇవి ప్రయత్నిస్తున్నాయి! సంక్షిప్తంగా చెప్పాలంటే, అవి క్లిక్‌బైట్ ముఖ్యాంశాలు!

## ఆన్‌లైన్ ముప్పులు

1. హ్యాకింగ్
2. ఫిషింగ్
3. డేటా దొంగతనం
4. మాల్వేర్
5. గుర్తింపు ఆధారం దొంగతనం

## డబ్బు రూపంలో మోసం చేయడం

### ఆదిల్ యొక్క తండ్రి కథ:

బి. పోలీసు అధికారిని అతని గుర్తింపు నంబర్ కోసం అడగండి మరియు అది నిజమైనదో కాదో తెలుసుకోవడానికి బహదూర్‌పూర్ పోలీస్ స్టేషన్ యొక్క అధికారిక ఫోన్‌కు కాల్ చేయండి.

సి. కజిన్ బ్రదర్ అరెస్టు అయ్యాడో లేదో తెలుసుకోవడానికి అతనికి కాల్ చేయండి.

డి. ఫిర్యాదు చేయడానికి సైబర్ క్రైమ్ సెల్‌ను సంప్రదించండి.

ఈ. ఆపదలో ఉన్నప్పుడు సహాయం కోసం స్నేహితులు మరియు కుటుంబ సభ్యులను సంప్రదించండి!

### ఆదిల్ యొక్క తల్లి కథ:

ఎ. ఆ అవకాశం మంచిదో కాదో తెలుసుకోవడానికి ఇంటర్నెట్లో శోధన చేయండి.

బి. కంపెనీ పేరుతో యూఆర్ఎల్ సరిపోలుతుందో లేదో తనిఖీ చేయండి; ఇది అనుమానాస్పదంగా కాని కనిపిస్తుందా?

డి. సైబర్ క్రైమ్ సెల్ లేదా పోలీసులను సంప్రదించి వారిని అప్రమత్తం చేయండి.

ఈ. ఆ నంబర్‌ను బ్లాక్ చేసి రిపోర్ట్ చేయండి.

### ఆదిల్ యొక్క అంకుల్ కథ:

బి. అతని ఖాతా వివరాలను అతని స్వంత బ్యాంకు ఎందుకు అడుగుతుంది? అది నిజమో కాదో తెలుసుకోవడానికి అతని బ్యాంక్ రిలేషన్షిప్ మేనేజర్‌కి కాల్ చేయమనండి.

సి. వెబ్‌సైట్ విశ్వసనీయంగా ఉందో లేదో తనిఖీ చేయండి: యూఆర్ఎల్, ఇ-మెయిల్ మరియు లేఅవుట్, డిజైన్‌లో లోపాలు కాని ఉన్నాయా?

డి. సైబర్ క్రైమ్ సెల్‌ను సంప్రదించండి!

